ప్రజాశక్తి

గురువారం 29 డిసెంబర్ 2022 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

ఉపాధ్యాయుల అరియర్స్

బిల్లులను వెంటనే చెల్లించాలి

- పిడిఎఫ్ అభ్యర్థులను బలపరచాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ఉపాధ్యాయుల అరియర్స్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పిడిఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకం మండలంలో బుధవారం పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను, గ్రాడ్యుయేట్స్‌ను కలిసి పిడిఎఫ్ అభ్యర్థులను బలపరచాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా త్రిపురాంతకంలోని యుటియఫ్ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. సిఎం జగన్ ఎన్నికల్లో ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, సిపిఎస్ రద్దు చేయకపోగా ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసినటువంటి పిఆర్సీ, పియఫ్, డిఎ సరెండర్ లీవ్‌లు, మెడికల్, రీయింబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనవసరమైనటువంటి ఖర్చులను తగ్గించి.. ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అక్కడ విమానాలు.. ఇక్కడ ప్రమాదాలు..

అట్టర్‌ప్లాప్ అయిన శింగ-రాయకొండ రన్‌వే

▶ 8లో

పొందూరులో పొగాకు రైతులకు

మిగిలింది కన్నీరే..

- గ్రామంలో 700 ఎకరాల్లో తోటలను పీకేసిన రైతులు
- ఎకరాకు రూ.40 వేలు చొప్పున.. రూ.3 కోట్లకు పైగానే నష్టం
- కనీస స్పందన లేని పొగాకు బోర్డు..
- కేంద్రానిదీ అదే దారి



పొగాకు పంటను పీకేస్తున్న రైతులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

- టంగుటూరు మండలం, పొందూరుకు చెందిన వేజండ్ల బలరాం అనే రైతు 25 ఎకరాలు పొగాకు సాగు చేశాడు. తోటలు బాగా పెరిగాయి. మాండూస్ తుపాన్ వల్ల వర్షాలు ముంచాయి. తోటలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. అంతా పీకేశాడు.

- ఏరువ అనంద్ అనే రైతు 10 ఎకరాలు వేయగా ఆయనదీ ఇదే పరిస్థితి. వర్షాలకు తోటలు నీటమునిగి వడలిపోయాయి. అంతా పీకేశాడు.

- మద్దినేని వెంకటేశ్వర్లు 20 ఎకరాలు సాగుచేయగా అంతా పోయింది. దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

- పరిటాల వాసు అనే రైతు 20 ఎకరాలు వేయగా అంతాపోయింది.

మండూస్ తుపాను కారణంగా కురిసిన వర్షాలకు పొందూరు పొగాకు రైతులు నిలువునా మునిగారు. పొందూరు గ్రామంలో ఉన్న పొలంలో అధికభాగం పొగాకు సాగు చేశారు. ఆకు కొట్టే సమయానికి వర్షాలు వచ్చాయి. నాలుగు రోజులు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు పొగతోటలను నట్టేటముంచాయి. నల్లరేగడి ప్రాంతాలన్నీ ఎందుకూ పనికి రాకుండా పోయాయి. ఇప్పుడు తోటలను పీకేశారు. మళ్లీ నాట్లు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు నెలల పాటు పెరిగిన తోటలు రైతుల కళ్లెదుటే ఎండిపోయాయి. ఎకరాకు రూ.40 వేలకు పైగానే పెట్టుబడి పెట్టారు. కాలం వృథా అయ్యింది. ఈ నష్టం చెప్పేది కాదు. దిగుబడి రూపేణా కోల్పోయిన నష్టాన్ని పరిగణలోకి తీసుకుంటే ఇంకా పెరుగుతుంది. పెట్టుబడులతో పాటు ఓ వ్యవసాయ సీజన్‌ను, దిగుబడి రూపేణ వచ్చే ఆదాయాలను కోల్పోయారు. తెచ్చిన అప్పులు తీరేమార్గం ఏమిటన్నదే ఇప్పుడు ప్రశ్న. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. సాగు చేశారు. ఆకుకొట్టుడు దశలో పంటలు నిలువునా పోయాయి.

700 ఎకరాల్లో తోటలు పీకేసిన రైతులు

టంగుటూరు వేలం కేంద్రం పరిధిలో ఐదు వేల ఎకరాల్లో పొగాకు సాగు ▶ 2లో

నేడు రన్‌వేపై ట్రయల్‌రన్

- పిచ్చికలగుడిపాడు జాతీయ రహదారిపై ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ఎయిర్ స్ట్రిప్
- దక్షిణ భారతంలో నేటి నుంచి తొలిసారిగా అందుబాటులోకి..



ట్రయల్ రన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయరహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతం (ఎయిర్ స్ట్రిప్) దక్షిణ భారతదేశంలో తొలిసారిగా అందుబాటులోకి రానుంది. విపత్తు సమయాలలో విమానాలు అత్యవసరంగా దిగడానికి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతాలను దేశంలోని పలు జాతీయ రహదారులపై నిర్మించారు. అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి వీలుగా జాతీయ రహదారి-16పై కొరిశపాడు, రేణంగివరం గ్రామాల వద్ద నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ రన్‌వే ట్రయల్ రన్ గురువారం జరుగనుంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అత్యవసర రన్‌వేల నిర్మాణానికి కేంద్రం పూనుకుంది. బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, పిచ్చికల గుడిపాడు వద్ద జాతీయరహదారిపై రూ.79 కోట్ల వ్యయంతో పటిష్టమైన సిమెంట్‌రోడ్డును విమానాలు దిగేందుకు వీలుగా రన్ వే తరహాలో నిర్మించారు. ఇలా దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై చేపట్టిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతాల్లో మొదటగా బాపట్ల జిల్లాలో నిర్మాణం పూర్తి చేసుకుంది. ఇలా ట్రైల్ రన్ కూడా నిర్వహించడం దక్షిణ భారతదేశంలోనే ప్రథమంగా జరగనుంది. ఇలా జాతీయ రహదారిపై రన్ వే నిర్మాణం కోసం 5 కిలోమీటర్ల మేర మలుపులు లేని రహదారి అవసరం. ప్రకాశం జిల్లా శింగరాయకొండ వద్ద, బాపట్ల జిల్లాలోని కొరిశపాడు వద్ద ఇలాంటి రహదారి ఉండటంతో ఇక్కడ రన్‌వేల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. శింగరాయకొండ వద్ద రన్ వే నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. బాపట్ల జిల్లాలోని రన్‌వే అందుబాటులోకి రావడంతో ట్రయల్ రన్ జరగనుంది.

నేడు విమానాలు రన్‌వేపై..

ట్రయల్ రన్‌కు వచ్చే విమానాలు ఇక్కడ నిర్మించిన రన్ వేపై 100 మీటర్ల ఎత్తులో ప్రయాణిస్తాయి. ప్రస్తుతం ఈ రన్‌వేపై విమానాలు దిగవని నూతన సంవత్సరంలో మార్చి లేదా ఏప్రిల్ నెలలో విమానాలు దిగేందుకు తీసుకోవలసిన ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నెల 29వ తేదీన ట్రైల్ రన్ నిర్వహిస్తున్నట్లు భారత వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ ఆర్ఎస్.చౌదరి ఈ సందర్భంగా తెలిపారు. రన్ వే ప్రాంతంలో డివైడర్లను తొలగించి రాత్రి సమయంలో కాంతివంతంగా రన్ వే కనిపించేలా రంగులు వేశారు. గురువారం రన్‌వే ఉన్న ప్రాంతమంతా ▶ 2లో



చంద్రబాబుకు గజమాల వేస్తున్న అభిమానులు



చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న దామచర్ల, ఇతర నేతలు

చంద్రబాబుకు ఘన స్వాగతం

దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నెల్లూరు జిల్లా, కందుకూరు నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఒంగోలు చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగు మహిళలు పార్టీ పతాకాలు, బెలూన్లు చేతపట్టుకొని చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికారు. ఒంగోలు కల్వరి టెంపుల్ వద్ద చంద్రబాబు నాయుడుకి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, టిడిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టంగుటూరు టోల్ ప్లాజా వద్ద



బడ్డీ కొట్లో టీ తాగుతున్న చంద్రబాబు

చంద్రబాబునాయుడుకి టిడిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దామచర్ల సత్య, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు ఆధ్వర్యంలో భారీ గజమాల వేసి.. స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్.విజయ్‌కుమార్, గూడూరి ఎరిక్షన్‌బాబు, పాలపర్తి డేవిడ్‌రాజు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, యక్కల తులసీరావు, గుర్రాల రాజ్‌విమల్, బండారు మదన్, ఎఎంసి మాజీ ఛైర్మన్ ▶ 2లో

పింఛన్ల తొలగింపునకు నోటీసులు

ఆందోళనలో లబ్ధిదారులు

ప్రజాశక్తి-పిసిపల్లి

వివిధ కారణాలతో పింఛన్లు తొలగిస్తున్నట్లు నోటీసులు రావడంతో లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. 20 సంవత్సరాలుగా పింఛను తీసుకుంటున్న వారికి మీ కుటుంబ సభ్యులు ఆదాయపన్ను కడుతున్నందున మీకు ఎందుకు పింఛన్ తొలగించకూడదో 15 రోజులలో వివరణ ఇవ్వాలని నోటీసులు అందజేశారు. దీంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.



ఈమె పేరు నలబోలు మూగెమ్మ అలియాస్ ఓబులమ్మ. ఈమెకు 60 సంవత్సరాల క్రితం నెల్లూరుకు చెందిన వ్యక్తితో వివాహమైంది. భార్యభర్తమల మధ్య విభేదాల కారణంగా పెళ్లయిన రెండు సంవత్సరాలకే పుట్టింటికి వచ్చింది. పిసిమండలంలోని జంగాలపల్లి గ్రామంలో తల్లిదండ్రుల వద్ద కొంత కాలం ఉంది. అయితే 30 సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు చనిపోయారు. ఒంటరిగానే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. పిల్లలు లేరు. ఆమెకు సుమారు 17 సంవత్సరాలుగా వృద్ధాప్య పింఛను వస్తుంది. ఆమె బంధువుల పిల్లలు ఆదాయ పన్ను కడుతున్నారని పింఛను రద్దు చేస్తామని ప్రభుత్వం నుంచి నోటీసు వచ్చింది. 15 రోజుల లోపు వివరాలు ఇవ్వాలని, లేకుంటే పింఛను ఆపేస్తామని నోటీసులో పేర్కొన్నారు.



ఈమె పేరు కశిరెడ్డి గోవిందమ్మ. ఆమె వితంతురాలు. కుమారుడికి వివాహమైంది. భార్య, పిల్లలతో ఆయన సపరేట్ కార్డు తీసుకున్నారు. గోవిందమ్మ కూలీ, నాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. కుమారుడు 15 సంవత్సరాలకుపైగా స్వగ్రామమైన జంగాలపల్లి లేడు. ప్రస్తుతం గోవిందమ్మ జారి పడి కాలు విరిగి మంచంలో ఉంది. దీంతో వృద్ధాప్యంలోఉన్న గోవిందమ్మకు సేవలు చేసేందుకు కుమారుడు, కోడలు ఇక్కడికి వచ్చారు. బంధువుల పిల్లలు ఆదాయపన్ను చెల్లిస్తున్నారని పింఛను తొలగిస్తామని నోటీసు పంపారు. దీంతో ఏమి చేయాలో అర్థం కాక గోవిందమ్మ లబోదిబో మంటుంది.

ఈమె పేరు గుంటగాని గురవమ్మ. గతంలో పిసిపల్లి కెజిబివిలో కాంట్రాక్టు పద్ధతిపై వంట మనిషిగా పనిచేశారు. 60 సంవత్సరాలు నిండడంతో రెండేళ్ల క్రితం విధుల నుంచి తొలగించారు. భర్త లేడు. ఆమెకు వృద్ధాప్య వస్తుంది. కెజిబివిలో పని చేస్తున్నారని, పింఛన్ ఎందుకు రద్దు చేయకూడదో సంజాషీ ఇవ్వాలని ఆమె నోటీసు ఇచ్చారు.



ఈయన పేరు గుంటగాని ఏసేబు. గత కొంత కాలంగా చర్మకారుల పింఛను వస్తుంది. ఏసేబు భార్య మరియమ్మ గతంలో కెజిబివిలో వాచ్‌మెన్‌గా పనిచేసింది. 60 సంవత్సరాలు నిండాయని రెండేళ్ల క్రితం విధులు నుంచి ఆపారు. ప్రస్తుతం ఆమె అనారోగ్యంతో ఇంటి వద్దే ఉంటుంది. మరియమ్మ వాచ్‌మెన్ ఉద్యోగం చేస్తుందని, అందువల్ల మీ పింఛను ఎందుకు తొలగించకూడదో సంజాయిషీ ఇవ్వాలని నోటీసు జారీ చేశారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

కామేపల్లి శ్రీనివాసులు, టివి శ్రీరామ్మూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యులు పిల్లుట్ల సుధాకర్‌రావు, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు గంగాధర్, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, టిడిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

బడ్డీ కొట్లో టీ తాగిన చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి శింగరాయకొండలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. నెల్లూరు జిల్లా, కందుకూరు పర్యటనకు వెళ్తున్న చంద్రబాబు నాయుడు శింగరాయకొండ జాతీయరహదారి పరిధిలోని రన్‌వే పక్కనే ఉన్న ఓ బడ్డీ బొంకులో కాన్వాయ్‌ను ఆపి టీ తాగారు. అక్కడ కొండపి నియోజకవర్గ నాయకులతో మాట్లాడారు. కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణతో ముచ్చటించారు. కందుకూరు నుంచి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, కందుకూరు ఇంచార్జ్ ఇంటురి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరు రాజేష్ వేర్వేరుగా వచ్చి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. అక్కడకు శింగరాయకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా చేరుకొని స్వాగతం పలికారు.

పొందూరులో పొగాకు రైతులకు మిగిలింది కన్నీరే..

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. ఇందులో పొందూరు చుట్టుపక్కల గ్రామాలే కీలకం. పొందూరులోనే 700 ఎకరాల్లో నీటమునిగి ఎందుకూ పనికిరాకుండా పోయిన తోటలను రైతులు నాలుగురోజులుగా పీకేస్తున్నారు. వర్షాలు లేకుంటే ఆకుకొట్టే పనులు మొదలయ్యేవి. కర్నాటకలో ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. వర్షాలు ఇలా నిలువునా ముంచుతాయని అనుకోలేదని పొగాకు రైతు శింగయ్య తెలిపారు. ఎక్కువ నష్టం ఈ గ్రామంలోనే ఉంది. ఈ గ్రామంలో పెట్టుబడి రూపేణ జరిగిన నష్టమే రూ.3 కోట్లకు పైగానే ఉంటుంది.

పట్టించుకోని పొగాకు బోర్డు..

ఇతర పంటలకు ఎంత నష్టం జరిగిందో వ్యవసాయశాఖ అంచనాలు వేసింది. పంటల వారీగానూ ఎన్యూమరేషన్ కూడా చేశారు. 69 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నట్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అయితే పొగాకు బోర్డు మాత్రం నష్టం అంచనాలను కూడా వేయలేదు. అధికారులు మొక్కుబడిగా తోటలను చూసి వెళ్లారు. కనీసం నష్టం ఎంత జరిగిందనే అంచనా వేసే పని కూడా చేయలేదు. కేంద్రానికి నివేదిక పంపితే ఎంతో కొంత ఆలోచిస్తారనే భావన కూడా బోర్డు అధికారుల్లో కనిపించలేదు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు పొగాకు రైతులను ఆదుకోవాలని ఈడీకి వినతిపత్రం ఇచ్చారు. బోర్డు కార్యాలయం వద్ద సోమవారం నాడు రైతుసంఘం, కౌలు రైతుసంఘాల నేతృత్వంలో ధర్నా కూడా చేశారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటనేదీ అంతుచిక్కడం లేదు.

ఎంపీలు స్పందిస్తేనే..

ఎంపీలు స్పందించి పొగాకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఇప్పటికే ఎంపీ మాగుంట ఈ సమస్యను పార్లమెంటులో ప్రస్తావించారు. కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇతర ఎంపీలు కూడా దీనిపై స్పందించాలి. రాష్ట్రం నుంచి పాలకపక్ష ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి. రైతులు కోరుతున్నట్లుగా రుణాలు రీషెడ్యూల్, కొత్త రుణాలు ఇప్పించడం, పరిహారం అందేలా చూడటం వంటి డిమాండ్లపై ఎంపీలు దృష్టి సారించాలి.

బిస్కెట్లు అందజేత

దర్శి : వికలాంగ విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూత నందించాలని డూమా పీడీ కె. శీనారెడ్డి తెలిపారు. స్థానిక భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో బిస్కెట్లు, పండ్లు బుధవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కుసుమకుమారి, ఎంపిపి సుధారాణి, భవితకేంద్రం ఐఇఆర్‌సి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-దర్శి

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో నాటిన మొక్కలు అక్కడక్కడ ఎండిపోయాయని, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టరు శీనారెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మాట్లాడుతూ పలు గ్రామాలలో చేపట్టిన ఉపాధి పనులను వారం రోజులుగా ప్రత్యేక బృందాలు పరిశీలించినట్లు తెలిపారు. కొన్ని చోట్ల మొక్కలు ఎండిపోయినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిఒ వెంకటస్వామి, ఎంపిడిఓ కె. కుసుమకుమారి, ఏమెన్ ఖాజావలి, ఎంపిపి గోళ్లపాటి సుధారాణి, వైస్ ఎంపిపిలు సోము దుర్గారెడ్డి, ముసలయ్య, ఎపిఒ కళ్యాణి, విసి రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పెద్దదోర్నాల : అండర్-14, 17 విభాగాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టి. స్వాతి, ఎస్.కె. మహమ్మద్ రియాజ్, పి.తస్లీమ్, ఎస్‌కె.ముమీన, ఎ.హర్షవర్ధన్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సలాం, ఫిజికల్ డైరెక్టర్లు పి.రామా నాయక్, ఎస్. సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

గుండ్లకమ్మ జలాశయంలోకి చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి-మద్దిపాడు

మత్స్యకారుల జీవనోపాధికి చేప పిల్లలు ఉపయోగపడతాయని ఎంపిపి వాకా అరుణ తెలిపారు. మండల పరిధిలోని మల్లవరం గుండ్ల కమ్మ జలాశయంలోకి 4,17,000చేప పిల్లలను బుధవారం వదిలారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి తేళ్ల భాగ్యలక్ష్మి, సర్పంచి లోకేశ్వరి, ఎంపిటిసి ఆర్. వెంకట సుజాత, వైస్ ఎంపిపి పి. వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎ. చంద్ర శేఖర్ రావు, ఎఫ్ డిఒ రవికుమార్, ఇన్‌స్పెక్టర్ రాములు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు జీవరత్నం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు రన్‌వేపై ట్రయల్‌రన్

(మొదటిపేజీ తరువాయి)

సూర్యలంక వైమానిక దళం భద్రత పరిధిలో ఉంటుంది. ఇప్పటికే రాడార్లు, తదితర సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరాలు, సామగ్రి స్థానికంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఒక విమానం ఈ రన్ వేపై ఆకాశంలో వెళుతూ పరీక్షలు చేశారు.

హైవేపై వచ్చే వాహనాల దారి మళ్లింపు

బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

మేదరమెట్ల: బాపట్ల జిల్లా పరిధిలోని 16వ నెంబరు జాతీయరహదారిపై కొరిశపాడు మండలం, పిచ్చికలగుడిపాడు వద్ద నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతంలో గురువారం భారత వైమానిక దళం అధికారులు విమానాల ట్రైల్ రన్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్‌ను దారిమళ్లిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. బుధవారం ట్రైల్ రన్ నిర్వహించే ప్రాంతాన్ని వైమానిక దళం అధికారులతో కలసి పరిక్షించి భద్రత ఏర్పాట్లు, హైవేపై వచ్చే వాహనాల దారి మళ్లింపుకు తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గురువారం ఉదయం 10.30 గంటల నుండి 12 గంటల వరకు జాతీయ రహదారిపై వచ్చే వాహనాలను దారి మళ్లించడం జరుగుతుందని, గుంటూరు నుంచి వచ్చే వాహనాలను రేణంగివరం నుండి అద్దంకి వైపు, ఒంగోలు వైపు నుండి వచ్చే వాహనాలను మేదరమెట్ల నుండి అద్దంకి వైపు దారి మళ్ళించడం జరుగుతుందన్నారు.

శింగరాయకొండ విద్యార్థుల ప్రతిభ

శింగరాయకొండ : దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈనెల 23న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పామంజి బాలవర్ధన్, తన్నీరు ఏడుకొండలు పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర నాయక్, హరేరామ్ ,వ్యాయామ ఉపాధ్యాయులు కె.మాల్యాద్రి, సయ్యద్ జంషీర్ అబ్దాల్ బుధవారం అభినందించారు.



డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న శిద్దా సుధీర్‌బాబు

డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

దర్శి : దర్శి పట్టణంలో అమ్మ డిజిటల్ ఎక్స్‌రే మరియు డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌బాబు తెలిపారు. దర్శి పట్టణంలోని కురిచేడురోడ్‌లోనున్న రోహిత్ పవన్ హాస్పిటల్‌లో అచ్చనాల కోటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మ డిజిటల్ ఎక్స్‌రే మరియు డయాగ్నోస్టిక్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. అనంతరం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

ఏల్చూరులో భారీ చోరీ..

రూ.25 లక్షల మేర ఆస్తి అపహరణ

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. ఏల్చూరులో అద్దంకి నార్కెట్‌పల్లి రహదారి వెంట ఉన్న కొలిశెట్టి నాగేశ్వరరావు ఇంటిలో ఈ చోరీ జరిగింది. కొలిశెట్టి నాగేశ్వరరావుకు రెండు ఇండ్లు ఉన్నాయి. పాత ఇంటిలో నాగేశ్వరరావు, ఆయన భార్య నివసిస్తున్నారు. కొత్తగా నిర్మించిన ఇంటిలో ఆయన కుమారుడు సుజనకుమార్, కోడలు నివసిస్తున్నారు. సుజన కుమార్ మంగళవారం ఉదయం తన ఇంటికి తాళాలు వేసి భార్యతో కలసి ఊరికి వెళ్లాడు. సుజన కుమార్ తండ్రి నాగేశ్వరరావు బుధవారం ఉదయాన్నే సుజన్ కుమార్ నివసిస్తున్న ఇంటి వైపు వెళ్లాడు. అక్కడ ఇంటి గేటు గడియ పగలగొట్టి ఉంది. నాగేశ్వరరావు ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తెరచి ఉంది. బీరువాలో ఉన్న 44 సవర్ల బంగారం, 7 కిలోల వెండి, 25 వేల రూపాయల నగదు, 44 వేల రూపాయలు ఖరీదు చేసే ల్యాప్ టాప్ చోరీకి గురయ్యాయని గుర్తించాడు. చోరీకి గురయిన ఈ మొత్తం విలువ రూ.25 లక్షలు ఉంటుందని ప్రాథమిక అంచనా. ఊరికిపోయిన తన కుమారుడు సుజన్ కుమార్‌కు ఫోన్ ద్వారా తెలియజేశాడు. తర్వాత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని బల్లికురవ ఎస్ఐ వేమన, సీఐ రామకృష్ణారెడ్డి, పరిశీలించారు. వేలిముద్రల నిపుణులను తీసుకువచ్చి పరిశీలించారు. బాధితుడు కొలిశెట్టి వెంకట నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న వేలిముద్రల నిపుణులు, సీఐ

సూపర్ మార్కెట్లో దొంగలు పడ్డారు

రేకులు పగలగొట్టి షాపులోకి దూరిన దుండగులు ● సీసీ కెమెరాలు ఎత్తుకెళ్లిన వైనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని కందుకూరు రోడ్డు వద్ద ఉన్న మీ సూపర్ మార్కెట్లో మంగళవారం రాత్రి దొంగలు పడ్డారు. వలేటివారిపాలేనికి చెందిన ఎం మాల్యాద్రి అనే వ్యక్తి బుధవారం ఉదయం వచ్చి సూపర్ మార్కెట్‌ను తెరవగా షాపులో దొంగతనం జరిగినట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై ఫిరోజా ఫాతిమా, ఏఎస్ఐ మహబూబ్ బాషా ఘటనా స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సామాన్లు తీసుకుపోవటం వీలు కాకపోవడంతో షాపులో ఉన్న 15,000 రూపాయల నగదును తీసుకెళ్లారు. షాపులో ఉన్న సీసీ కెమెరాలకు సంబంధించిన స్టోరేజీ ఉండే బాక్స్‌ను సైతం దొంగలు తీసుకుపోయారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఒంగోలు క్లూజ్ టీం బృందాన్ని రంగంలోకి దించారు. క్లూజ్ టీమ్ ఎస్ఐ శరత్ బాబు ఆధ్వర్యంలో దొంగతనం జరిగిన తీరును పరిశీలించి వేలి ముద్రలను సేకరించారు. అయితే వచ్చిన దొంగలు ఎక్కడా వేలిముద్రలు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. షాపులో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ ఆ సీసీ కెమెరా స్టోరేజ్ బాక్స్‌ను తీసుకుపోవటం, ఎక్కడా వేలిముద్రలు పడకుండా జాగ్రత్తలు తీసుకోవటం పై దొంగలు జాగ్రత్తలు తీసుకున్నారని పోలీసులు చెబుతున్నారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చోరీ జరిగిన షాపులో పరిశీలిస్తున్న పోలీసులు



గంజాయిని పట్టుకున్న ఎస్ఇబి సిఐ లత

గంజాయి అమ్మితే చర్యలు: ఎస్‌పి మలికగర్గ్

రవాణా చేస్తున్న ముఠా అరెస్టు ● 40 కేజీలు స్వాధీనం

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

గంజాయి అక్రమ రవాణా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి మలికగర్గ్ తెలిపారు. బుధవారం స్థానిక గుంటూరు రోడ్డులో గంజాయి రవాణా చేస్తున్న ముఠాను ఎస్ఇబి అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలిపిన వివరాల మేరకు ఒంగోలు పాప కాలనీకి చెందిన షేక్ బాజి, నెల్లూరు జిల్లా, కందుకూరు గ్రామం నాంచారమ్మ కాలనీకి చెందిన పాసం సాంబ శివరావు (ప్రస్తుత నివాసం నెహ్రూ కాలనీ), ఒంగోలు గంటాపాలేనికి చెందిన కీనల వీరేంద్రనాథ్ నిందితులు. వీరు వైజాగ్‌లోని ఏజెన్సీ ప్రాంతం నుంచి ఆటోలో ప్రత్యేకంగా సీటు కింద ఒక అరలా అమర్చి అందులో 40 కేజీల గంజాయి, 25 ప్యాకెట్లను అందులో పేర్చి తీసుకువస్తున్నట్లు తెలిపారు. గుంటూరు రోడ్డులోని ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా వీరిని గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. ఎస్ఇబి జెడి కె నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ ఎ ఆవులయ్య, ఎం సుధీర్ ఆధ్వర్యంలో ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ లత, ఎస్ఐ గోపాల కృష్ణా, హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వరరావు, పిసిలు కుప్పలా శ్రీనివాసులు, హరిబాబు, శివశంకరరావు, శ్రీనివాసులును ఎస్‌పి అభినందించారు.

వెదుళ్లపల్లి పంచాయతీ షాపుల వేలం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: బాపట్ల మండలం వెదుళ్లపల్లి పంచాయతీకి సంబంధించిన పూల మార్కెట్ షాపులు 31, వైఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని 19 దుకాణాల వేలం బుధవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ బహిరంగ వేలం ఎల్పీఓ పులి శరత్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఏడాది కాలానికి లీజు నిమిత్తం మొత్తం షాపులు వేలంలో హెచ్చు పాటదారులు పొందినట్లు పంచాయతీ కార్యదర్శి విజయ సారధి తెలిపారు. ఈ వేలం ద్వారా పంచాయతీకి రూ.4,19,200 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

విధినిర్వహణలో అలసత్వం తగదు: ఎస్‌పి



అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-అద్దంకి: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వార్షిక తనిఖీలో భాగంగా అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఎస్పీ సిబ్బంది వద్ద నుంచి గౌరవ వందనం స్వీకరించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును ప్రారంభించారు. నిరుపయోగంగా ఉన్న పాత సర్కిల్ ఆఫీస్ భవనాన్ని ఆధునికరించి అందులో స్టేషన్ ఎస్ఐలకు ఏర్పాటు చేసిన గదులను ప్రారంభించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగా అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును, ఆధునీకరించి నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఐ, ఇన్‌స్పెక్టర్ గదులను ఓపెన్ చేసినట్లు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ఎస్-ఎస్ఓ పనితీరు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. స్టేషన్‌లో నిర్వహించే రికార్డులను, సిడి ఫైల్స్‌ను పరిశీలించినట్లు పేర్కొన్నారు. సచివాలయ మహిళా పోలీస్‌లతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతి ఒక్క సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నిల్వలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పట్టణ పోలీసులను ఆదేశించారు. ప్రధానంగా పట్టణంలోని కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, అలాంటివారి కదలికలపై అనునిత్యం నిఘా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ప్రాపర్టీ నేరాలు జరగకుండా బీట్ వ్యవస్థను పటిష్టం చెయ్యాలని, ప్రతి బీట్ వాహనానికి సైరన్ ఉండాలన్నారు. ప్రత్యేక టీమ్‌లను నియమించుకొని ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన కేసులను ఛేదించి దొంగిలించబడిన బాధితుల సొమ్మును రికవరీ చేయాలని ఆదేశించారు. వార్షిక తనిఖీ జరుగుతుండగా అద్దంకి పట్టణంలో నివాసముండే శ్రీనివాసరావు కుమార్తెలు లక్ష్మీదేవి, సౌమ్యలు లోన్ యాప్‌ల వల్ల జరిగే అనర్థాలను గురించి చేసిన వీడియోను జిల్లా ఎస్పీ వీక్షించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చీరాల సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ పి శ్రీకాంత్, అద్దంకి టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏ రాజమోహన్, బాపట్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఏ. శ్రీనివాస్, ఎస్పీ సిసిఎస్ హరికృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మృతిచెందిన నరసింహులు

మోటార్ బైక్‌ను ఢీకొన్న లారీ: ఒకరు మృతి

ప్రజాశక్తి-కనిగిరి

మోటార్ బైక్‌ను లారీ ఢీకొనటంతో భర్త మృతి చెందగా, భార్య గాయపడిన సంఘటన బుధవారం కనిగిరి మండలం నందనమారెళ్ల వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. పామూరు పట్టణం విద్యుత్ కాలనీకి చెందిన జి నరసింహులు(34) అతని భార్య సుబ్బలక్ష్మమ్మ మోటార్‌బైక్‌పై గ్యాస్ పొయ్యిలు రిపేరు, బొట్టుబిళ్లల విక్రయ వ్యాపారం చేసుకొనేందుకు మోటార్‌బైక్‌పై వెళుతుండగా లారీ ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న నరసింహులు మృతి చెందగా, భార్య సుబ్బలక్ష్మమ్మ గాయపడింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి ప్రమాదానికి గల కారణాలను విచారిస్తున్నారు. క్షతగాత్రురాలును కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతోంది.



గాయపడిన సుబ్బలక్ష్మమ్మ



మృతిచెందిన వృద్ధురాలు

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

ద్విచక్ర వాహనం ఢీకొని పొగాకు గ్రేడింగు కూలీ మృతిచెందిన ఘటన 16వ నంబర్ జాతీయ రహదారిపై మద్దిపాడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి డౌన్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ టీ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఇందిరమ్మ కాలనీ నుంచి పొగాకు గ్రేడింగుకు వెళుతున్న ఆదెమ్మ(70) ఒంగోలు-గుంటూరు జాతీయ రహదారిని దాటుతుండగా సూరరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనంపై గుంటూరు వైపు అతివేగంగా వెళుతూ రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఢీకొట్టారు. ఆమె రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పంచనామా కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.



అదనపు తరగతి గదికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్:

ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలోని యుపి పాఠశాల ఆవరణలో నాడు-నేడు కార్యక్రమంలో 60 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల బిల్డింగ్ శంకుస్థాపన బుధవారం జరిగింది. ఇంకొల్లు జడ్పిటిసి భవనం శ్రీలక్ష్మి, మాజీ జడ్పిటిసి భవనం శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచుగంటి పద్మ, ఎంపిటీసీ ఉయ్యాల మంగమ్మ, ఆయేషబుడే, ఉప సర్పంచ్ సోమేపల్లి శ్రీనివాసరావు, హెచ్‌ఎం రామదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు రుణాలు ఇవ్వాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యవసాయ, ఉత్పత్తి రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె విజయకష్ణన్ తెలిపారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఉత్పత్తి రంగాలు పెరిగితే బాపట్ల జిల్లా మరింత అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. ఇందుకోసం బ్యాంకులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి రూ.8,304.94 కోట్లు రుణాలు ఇవ్వాలనే లక్ష్యాలను బ్యాంకులు చేరుకోవాలన్నారు. గడిచిన ఆరు నెలలకు కేవలం రూ.3,189.69 కోట్లు రుణాలే ఇవ్వడంపై ఆరా తీశారు. వ్యవసాయ ఆధారిత జిల్లాలో విరివిగా రైతులకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. వేలాది మంది కౌలు రైతులుండగా, కేవలం 35 వేల మందికే సిసిఆర్సి కార్డులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అర్హులైన రైతులకు కార్డులు జారీ చేసి పంట రుణాలు ఇవ్వాలన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ.16,391.39 కోట్ల రుణాలు ఇవ్వాలనే లక్ష్యం తప్పనిసరిగా చేరుకోవాలన్నారు. ఇప్పటి వరకు రూ.9,301.33 కోట్లు రుణాలు ఇవ్వడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన్యత రంగాలపై బ్యాంక్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రుణం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. అన్ని రంగాలు అభివృద్ధి బాటలో పయనించడానికి బ్యాంకు అధికారులు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. వ్యవ సాయ, ఉత్పత్తి, ప్రాధాన్యత, పరిశ్రమలు తదితర రంగాల అభివృద్ధి కోసం 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు రూ.14,416.82 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు. ఆయా బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న పక్కా గృహాల నిర్మాణా లకు విరివిగా రుణాలు ఇవ్వాలని అన్నారు. పొదుపు మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా జీవనోపాదుల వృద్ధి కోసం రుణాలు ఇవ్వాలన్నారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా ఔత్సాహికులకు అవగాహన కల్పిస్తూ బడుగు వికాసం కింద రుణాలు ఇవ్వాలన్నారు. పశుసంపద అభివృద్ధి, మత్స్యసంపద వృద్ధికోసం స్థాపించే యూనిట్లకు రుణాలు ఇవ్వాలన్నారు. జగనన్న తోడు పథకానికి రుణాలిచ్చి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం కల్పించాల న్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగివుండేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న తోడు పథకం కింద పెండింగ్లో ఉన్న లబ్ధిదారులకు వేగంగా రుణాలు ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు చెప్పారు. రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశాలలో నిర్ణయం మేరకు రుణాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ఎల్డిఎం కృష్ణానాయక్, ఆర్బిఐ ఏజిఎం శరత్ చంద్, యూబిఐ రీజనల్ హెడ్ కె అరుణ సవిత, యూబిఐ డిప్యూటీ రీజనల్ హెడ్ జయజీవన్, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-రేపల్లె

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి సుధాకర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయడంలో అగ్రభాగాన ఉంటుందని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో కళా నైపుణ్యం పెంచేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతి సంవత్సరం సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్యాన్స్, వక్తృత్వం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, పాటలు, గ్రూప్ సాంగ్, సోలో సాంగ్ వంటి విభాగాలు ఉంటాయన్నారు. ప్రతి విభాగానికి మొదటి మూడు బహుమతులు, ప్రశంసాపత్రం అందజేస్తారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు డిసెంబర్ 30వ తేదీ లోపు స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో లేదా ఫోన్ ద్వారా 9346821130, 7569270728, 8121111513 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు కేవి లక్ష్మణరావు, కార్యదర్శి సూర్య ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రేపల్లె

మూడున్నరేళ్లుగా జగన్రెడ్డి విధ్వంసకర పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలను తెలియజెప్పేందుకు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టామని తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి జీవీ నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం వాల్పోస్టర్ను బుధవారం ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని 28 వార్డుల్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు కార్యకర్తలు, నాయకులు అధ్యక్ష కార్యదర్శులు, ఇన్ఛార్జులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి యలవర్తి శ్రీలక్ష్మి, బాపట్ల నియోజకవర్గం తెలుగు రైతు అధికార ప్రతినిధి చింతారావు, దేవగిరి రవిశంకర్, కమతం శివ సుబ్రహ్మణ్యం ఆయా వార్డుల అధ్యక్ష కార్యదర్శులు, ఇన్ఛార్జులు పాల్గొన్నారు.

వెల్లటూరు ఉన్నత పాఠశాలలో సోషల్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సోషల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ను ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, పాఠశాల ఉపాధ్యాయులు తిలకించారు. ఈవిఎం, సోలార్ సిస్టం, ఏటిఎం మిషన్ వంటి ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ ఎగ్జిబిషన్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నిరీక్షణరావు, గుర్రం మురళి తదితరులు పాల్గొన్నారు.



పర్చూరులో మిర్చి పంటలో నాటిన వైట్ బర్లీ పొగాకు

మిర్చి చేలో వైట్ బర్లీ పొగాకు

ఒకటి పోయినా మరొకటి దక్కుతుందన్నది అన్నదాత ఆశ!

ప్రజాశక్తి-పర్చూరు

వైరస్, నల్లతామర మిర్చిలో సోకటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పైరు పీకేయలేక, పంట దక్కుతుందన్న నమ్మకం లేక ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి మళ్లిస్తున్నారు. మిర్చి ధర ఊరిస్తున్నందువల్ల కొంతఅయినా దిగుబడి రాకపోతుందా అన్న ఆశతో మార్కెట్లో అందుబాటులో ఉన్న బయో మందులు, వివిధ రకాల పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. అయినా మొక్క ఎదుగుదల ఆశించిన విధంగా లేదు. కొత్తగా వచ్చే ఆకులన్నీ వైరస్, బొమ్మర తెగులుతో ముడుచుకు పోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఏమి చేయాలో అర్థం కాక రైతన్నలు తలలు పట్టుకుంటున్నారు. పర్చూరు సమీపంలో మిర్చి సాగు చేసిన ఓ రైతు మిరప మొక్కల పక్కనే వైట్ బర్లీ మొక్కలు నాటాడు. మిరప దెబ్బ తింటే వైట్ బర్లీ పంట అయినా దక్కుతుందనే ఆశతో ఇలా నాటినట్లు రైతు ప్రజాశక్తికి వివరించాడు. రెండు పడవల మీద కాలు పెట్టవద్దనే సామెతను పంటల విషయంలో రైతులు తప్పనిసరిగా ఆచరించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

175 స్థానాల్లో వైసిపి విజయం ఖాయం: కుందురు

ప్రజాశక్తి-పొదిలి



సమావేశంలో మాట్లాడుతున్న మార్కాపురం ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం రథం రోడ్లోని సాయి బాలాజీ కళ్యాణ మండపంలో మండల వాలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వాలంటరీతో పాటు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత జగన్కే దక్కిందని అన్నారు. రాష్ట్రంలో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన వైసిపి రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో వైసిపి గెలుపొందడం ఖాయమన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ అరుణ ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదే విధంగా పథకాల రూపొందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ తగ్గింది అన్నారు. మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గం నుంచి రానున్న ఎన్నికల్లో నాగార్జునరెడ్డి 30 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. రానున్న జగన్ ప్రభుత్వం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మంత్రి కావడం తథ్యమన్నారు. నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం మాట్లాడుతూ మహిళలకు జగన్ ప్రభుత్వంలో భద్రత పూర్తిగా ఉందని గత ప్రభుత్వంలో మహిళలకు భద్రత కొరవడిందన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే మనసున్న మంచి వ్యక్తి మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని రానున్న ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించుకుందామన్నారు. రాష్ట్ర ఖనిజాభివద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి అధ్యక్షుడు జరిగిన ఈ సమావేశంలో కల్లు గీత కార్పొరేషన్ డైరెక్టర్ జూపల్లి ఏడుకొండలు, మాజీ ఏఎంసీ చైర్మన్లు గుజ్జుల రమణారెడ్డి, గుర్రపుశాల కోటేశ్వరి, మాజీ ఎంపీపీ జడ్పిటిసిలు కే నరసింహారావు వి సాయి రాజేశ్వరరావు, మాజీ మండల పార్టీ కన్వీనర్లు జి శ్రీను, గుజ్జుల సంజీవరెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.



యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డిఈఓ

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

యుటిఎఫ్ 2023 డైరీ, అధ్యాపకదర్శినిలను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని అన్నారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జడ వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు సహాధ్యక్షులు బండి భిక్షాల బాబు, కోశాధికారి మచ్చ వెంకటేశ్వర రెడ్డి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మద్దాల సురేష్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

ప్రజాశక్తి క్యాలెండర్ను ఆవిష్కరించిన బలరాం

ప్రజాశక్తి-చీరాల

ప్రతి అక్షరం ప్రజా పక్షం అనే నినాదంతో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అక్షరమే ఆయుధంగా మలచి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్బి అతిథి గృహంలో ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్ను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ప్రజా సమస్యలను కొత్త కోణాలతో వెలికితీస్తోందని, భవిష్యత్తులో ప్రజలకు మరింతగా చేరువై అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా స్టాఫర్ నక్కల జయప్రకాష్, డివిజన్ ఇన్ఛార్జి కొలమూడి సురేష్, చీరాల విలేకరి బెజ్జం మణికుమార్, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పందిళ్లపల్లి సొసైటీ ప్రెసిడెంట్ పల్లపోలు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మించాల సాంబశివరావు, కోఆప్షన్ సభ్యులు కబీర్, బెజ్జం వినయ్ కుమార్, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ..

గొర్రెలు,మేకల పెంపకందారుల ఆందోళన

ప్రజాశక్తి- కొమరోలు

గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక పశు వైద్యశాల వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తోట తిరుపతిరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ పశు నష్టపరిహారం నష్టపరిహారం పెండింగ్ నిధులు పశుపోషకుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. పిపిఆర్, నాచు రోగం టీకాలు సరఫరా చేయాలన్నారు. కొమరోలు, తాటిచెర్ల మోటు పశు వైద్యశాలలకు పశువైద్యులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. నాచు రోగవం, జ్వరాలు, పారుడు రోగాల వల్ల గొర్రెలు చనిపోతున్నట్లు తెలిపారు. నల్లగుంట్లలో ఐతయ్య అనే పశుపోషకుడికి చెందిన పది మేకలు చనిపోయినట్లు తెలిపారు. నాచు రోగం టీకాలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో లేకపోవడంతో గత్యంతరం లేక కాపర్లు ప్రైవేటు షాపుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొమరోలు పశువైద్యశాలలో మూడు నెలల నుంచి డాక్టర్లు లేరని తెలిపారు. తాటి చర్ల మోటులో గత సంవత్సరం నుంచి రెగ్యులర్ వైద్యుడు లేదని, ఇన్‌ఛార్జి వైద్యుడు కూడా హాస్పటల్ కు రావడం లేదని తెలిపాడు. దీంతో రైతులు, గొర్రెల కాపరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనారోగ్యం కారణంగా గొర్రెలు, పాడి గేదెలు చనిపోయి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. బాధితులకు వైఎస్ఆర్ పశుపోషణ పథకం ద్వారా నష్టపరిహారం అందలేదని తెలిపారు. అనంతరం పశు వైద్యసహాయ అధికారి రవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రామరాజు, మండల అధ్యక్షులు బత్తుల పాండు, గౌరవాధ్యక్షుడు అరతోటి వెంకటసుబ్బయ్య, నాయకులు ఎర్దేశి పాండు షేక్ చిన్న మీరా సాహెబ్, నారాయణ, జి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న గొర్రెలు, మేకల పెంపకం దారులు

విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కొత్తపట్నం

విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు బుధవారం ట్యాబ్‌లు ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాడు-నేడు పథకం ద్వారా కొత్తపట్నం మండలంలో రూ.7 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. జగనన్న విద్యా కానుక, అమ్మఒడి లాంటి పథ కాలతో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెరిగి డ్రాప్‌అవుట్ తగ్గినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, జడ్‌పిటిసి సైకం శారద, ఎంపిడిఒ సుజాత, ఎంఇఒ అజయ్ బాబు, వైసిపి మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, బిసిసెల్ నాయకుడు కటారి శంకర్, ప్రధానోపాధ్యాయుడు పి. సుబ్బారావు, మత్స్యకార సంఘం డైరెక్టర్ వాయల సుమతి, ఎంపిటిసి చలంచెర్ల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. **పెద్దారవీడు :** మండల పరిధిలోని సుంకేసుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరతగతి చదువుతున్న విద్యార్థినులకు గ్రామ సర్పంచి గుడ్డెపోగు రమేష్ చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వర్లు, పిఎంసి చైర్మన్ దుగ్గి చిన్ననారారెడ్డి, వైసిపి నాయకులు ఆవుల నాగిరెడ్డి, గుర్రం ముత్యాలయ్య, మండ్ల చిన్నపుల్లయ్య పాల్గొన్నారు. **శింగరాయకొండ :** మండల పరిధిలోని ఊళ్లపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు జడ్‌పి వైస్ చైర్మన్ యన్నా బత్తిన అరుణమ్మ చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ విద్యార్థినులు ట్యాబ్‌లను ఉపయోగించుకొని సాంకేతిక విద్యలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కట్టా శోభారాణి, వైఎస్ ఎంపిపిలు షకీలాబేగం, సామంతుల రవికుమార్ రెడ్డి, ఊళ్ళ పాలెం ఎంపిటిసి పి . శ్రీనివాస రెడ్డి, సర్పంచి అనసూయమ్మ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పురిని శ్రీను, ఉపాధ్యక్షురాలు ఆరేటి మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాసులు పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** మండల మహదాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఎంపిపి గాయం సావిత్రి, ఎంఇఒ పెద్దిరాజు చేతుల ట్యాబ్‌లను అందజేశారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, వైస్ ఎంపిపి బెంజిమెన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకే సిఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి విద్యార్థులు సాంకేతిక విద్యనభ్యసించేందుకు ఈ ట్యాబ్‌లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామనమహాలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు నాగూర్‌యాదవ్, వైసిపి మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచి తాతపూడి సురేష్‌బాబు, కుప్పనబోయిన వెంకటరామయ్య, ఎంఇఒ దాస్‌ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు చింతం విజయ భాస్కర్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** మండల పరిధిలోనిపెద్ద బొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కిషోర్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు సంజీవరాజు, నారాయణ, రంగమ్మ, మల్లికార్జునచారి, రోషన్ బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు. **కనిగిరి :** విద్యార్థులు సాంకేతిక విద్యను అందిపుచ్చుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం, పాఠశాల ప్రిన్సిపల్ వివి.రమణయ్య, ఎస్‌ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాలచెన్నారావు, వైస్ చైర్మన్ మహదేవయ్య, వైసిపి నాయకులు పెన్నా ఏడుకొండలు పాల్గొన్నారు. **జరుగుమల్లి :** మండల పరిధిలోని కె. బిట్రగుంట కెజిబివి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంపిపి బెల్లం నిర్మల సత్యాన్నారాయణ చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.రామకష్ణ, ఎంఇఒ బి.నాగేంద్ర వదన్, సర్పంచి యటగిరి నాగ రాజ్యం, ఉపాధ్యాయులు, నాయకులు చెంచి రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** విద్యార్థుల కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే సుధాకర బాబు తెలిపారు. మండల పరిధిలోని గుండ్లాపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాసరావు, గ్రామ సర్పంచి కొప్పోలు ఆంజనేయులు , ప్రముఖ వ్యాపారవేత్త లింగా రామకష్ణ రెడ్డి, నాయకులు సత్యనారాయణ రెడ్డి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు **సంతనూతలపాడు రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఎంపిదిఒ కార్యాలయంలో ఎమ్మెల్యే సుధాకర్ బాబు చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సనత్‌కుమార్, ఎంపిపి బి. విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సర్పంచి దర్శి నాగమణి పాల్గొన్నారు. **దర్శి :** తాళ్లూరు మండలం తూర్పుగంగవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఆదాం షరీఫ్, పాఠశాల హెచ్‌ఎం అరుణ కుమారి, సర్పంచి నాగమణి చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ రాజశేఖరరెడ్డి, నాయకులు గుజ్జుల యోగిరెడ్డి, సిఆర్‌పి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మండల పరిధిలోని చందలూరు హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిలకు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నల్లదిమ్ము రమణారెడ్డి చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వైసిపి నాయకుడు అడ్డగిరి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గిద్దలూరు :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విద్య నభ్యసించేందుకు ఈ ట్యాబ్‌లు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నరసింహ రావు, ఎంపిపి కడప లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ ఆర్‌డి. రామకష్ణ, వైస్ ఎంపిపి బండారి నోవెల్, వైసిపి నాయకుడు బత్తెం ఓబులరావు పాల్గొన్నారు.


కొత్తపట్నంలో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలినేని


శింగరాయకొండలో ట్యాబ్‌లు అంజేస్తున్న అరుణమ్మ


గిద్దలూరులో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాంబాబు


ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణలో తహశీల్దారు, ఎంపిడిఒ

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పిసిపల్లి

2023 ప్రజాశక్తి క్యాలెండర్‌ను రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు ఎస్.వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ డివి. రమణారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ గడ్డం రాంబాబు, ఇఒఆర్‌డి డి.నాగమల్లేశ్వరి. వైసిపి నాయకులు శీలం సుదర్శనం, మేకల మాల్యాద్రి, యర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, పిసిపల్లి సర్పంచి తాళ్ళూరి మరియమ్మ, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, కసిరెడ్డి హనుమారెడ్డి, కోఆప్షన్ మాజీ సభ్యులు నజీర్‌బాషా ఆవిష్కరించారు.


ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ సుదీప

ప్రజాశక్తి 2203 క్యాలెండర్‌ను ఎంపిడిఒ ఎన్.సుదీప ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఎస్‌కె. ఖాసిం పీరా, ఇఒఆర్‌డినాగూర్ వలి, వైసిపి నాయకులు ఇంకొల్లు మాదిరెడ్డి, చెరెడ్డి పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపూడి

దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి నివాళి

ఒంగోలు కలెక్టరేట్ : మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, ప్రముఖ సీనియర్ న్యాయవాది దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి పలువురు రాజకీయ, నగర ప్రముఖులు ఘన నివాళులర్పించారు. దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దశదిన కర్మ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు,ప్రముఖులు పూలమాల మాలలు వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ మంత్రి, రెండు జిల్లాల కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముక్కు కాశిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, వైసిపి నాయకులు, నగర ప్రముఖులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న బాలినేని

నేడు మంత్రి సురేష్ వైపాలెం రాక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం యర్రగొండపాలెం రానున్నారు. యర్రగొండపాలెంలోని అంబేద్కర్ భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్న వైసిపి మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో మంకనతి పాల్గొంటారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సకాలంలో పాల్గొని జయప్రదం చేయాలని వైసిపి నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ ఖాసిం బాషా కోరారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు

ఎపి ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ 6,511 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, తమ అకాడమీలో పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక అంజయ్యరోడ్డులోని లాజిక్ అకాడమీ డైరెక్టర్ పాలపర్తి విజయభాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వచ్చేనెల 3లోపు తమ పేర్లు నమోదుచేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7207012758 సెల్ నంబరులో సంప్రదించాలన్నారు.


పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని 33వ డివిజన్‌లో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా...? అని అడిగితెలుసుకున్నారు. తొలుత ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి బాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు జయరామిరెడ్డి నివాసం వద్ద అల్పాహారం చేసిన బాలినేని అక్కడ నుంచి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంఇ కె మాల్యాద్రి, ఎసిపి వెంకటేశ్వర్లు, బిసిసెల్ జిల్లా అధ్యక్షుడే కటారి శంకర్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, నాయకులు దామరాజు క్రాంతికుమార్, 33వ డివిజన్ వైసిపి అధ్యక్షుడు పందిటి జేమ్స్, స్థానిక నాయకులు షేక్ నాగూర్, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు రషీదా పాల్గొన్నారు. **పొన్నలూరు :** మండల పరిధిలోని ముండ్లమూరివారిపాలెం



గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



గడపగడకూలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి, ఎమ్మెల్యే

గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు గడపగడపకూ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాలపాడు గ్రామంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చీమకుర్తి :** పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండలంలోని టి.గుడిపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, సర్పంచి యద్దనపూడి సునీత, మాలకొండయ్య, మేకల యల్లయ్య, పమిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **మార్కాపురం :** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు



గడపగడకూలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7,8వ వార్డుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపిల్ పండ్లతో తయారు చేసిన భారీ గజమాలతో క్రేన్ ద్వారా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్. అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ మొగుళ్లూరి మల్లికార్జునరావు, వార్డు కౌన్సిలర్లు మంగమూరి శ్రీనివాసులు, కొత్త వీర వెంకటక్రిష్ణ, దొడ్డా భాగ్యలక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ సిరాజ్, 25వ వార్డు కౌన్సిలర్ చాటకొండ చంద్రశేఖర్, 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్‌రసూల్, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషగిరిరావు, వైసిపి నాయకులు గుంటక చెన్నారెడ్డి, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, గొట్టం సూర్య నారాయణరెడ్డి, ఏల్చూరి శేషగిరిరావు, గాయం నాగేంద్రరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆత్మ పీడీ అన్నపూర్ణమ్మ

పంటల సాగుపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాచర్ల మండల పరిధిలోని చోళ్లవీడు జడ్‌పి యుపి పాఠశాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పీడీ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. నేల ఆరోగ్యం ఉంటే పంట కూడా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. పంటలకు ఎరువులు, పురుగు మందులు అధిక మొత్తంలో వినియోగించరాదని తెలిపారు. ఎరువులు, పురుగు మందులు అధికంగా వినియోగించడం వల్ల 50 నుంచి 60 శాతం సాగు ఖర్చు పెరుగుతుందన్నారు. దిగుబడి కూడా తగ్గి నాణ్యత లేని ఉత్పత్తి వస్తుందన్నారు. అధిక ఎరువులు, పురుగు మందుల కారణంగా నేల పాడై పంటలకు అనారోగ్యం కలుగుతుందని తెలిపారు. సేంద్రీయ జీవన ఎరువులను వినియోగించుకోవాలన్నారు. పచ్చిరొట్ట పైర్లను సాగు చేయాలన్నారు. తెగుళ్ల నివారణ, వేపగింజల కషాయం తయారీ గురించి రైతులకు వివరించారు. కంది, పత్తి, వరి, మొక్క జొన్న ఆముదం, మిరప పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, ఏడీఏ డి.బాలాజీనాయక్, ఎఒ ఎస్‌ఎ. రఫిక్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో వరికూటి అశోక్‌బాబు

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-టంగుటూరు

శివారు కాలనీలలో నిర్మించే రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. స్థానిక పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీకి కొండపి ఆర్‌అండ్‌బి రోడ్డుకు అనుసంధానంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఇటీవల గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికుల నుంచి వచ్చిన వినతుల మేరకు వెస్ట్ కాలనీలో 150 మీటర్ల మేర సిసి రోడ్డు, మధ్యలో కల్వర్టును రూ.12లక్షలతో నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ పుట్టా వెంకట్రావు, పిఆర్ ఎఇ కోట శ్రీహరి, నాగేశ్వరస్వామి దేవస్థానం పాలకవర్గం చైర్మన్ గొల్లపూడి సునీత, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి నాగరాజు, ఎంపిటిసి కొమ్ము ప్రభుదాసు, నాయకులు సోమేపల్లి మురళీకష్ణ, చక్కా రాజేశ్వరరావు, పేరూరి కమలాకర్ పాల్గొన్నారు.

బుక్ సెంటర్లు ఏర్పాటు

ప్రజాశక్తి- పెద్దదోర్నాల

మండల పరిధిలోని చిన్నగుడిపాడు, కటకానిపల్లి, వై చెర్లోపల్లి గ్రామాల్లో ఉప గ్రంధాలయాలుగా బుక్ సెంటర్లను ఏర్పాటు చేశారు. చిన్నగుడిపాడులో ఏర్పాటు చేసిన బుక్ సెంటర్‌ను సర్పంచి పవన్ కుమార్, కటకానిపల్లిలో సర్పంచి పిక్కిలి కోటిలింగం, వై చెర్లోపల్లిలో భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల గ్రంధపాలకుడు వెంకటేశ్వరరెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల ఇళ్లకు విద్యుత్ సౌకర్యం

యర్రగొండపాలెం : జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా గృమ నిర్మాణాలు పూరైన ఇళ్లకు విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు, వాటర్ వర్క్స్ అవసరమైన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఇ కెజెవి. సత్యనారాయణ ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఇ మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే విద్యుత్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇఇ బివి నాగేశ్వరరావు, ఒంగోలు కన్‌స్ట్రషన్ టెక్నికల్ ఇఇ సత్యనారాయణ, మార్కాపురం అకౌంట్స్ స్టాఫ్ ఆల్ ఇంజినీరింర్ కట్టా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులు మమ్మల్ని గుర్తించడం లేదు

టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి వద్ద జడ్‌పిటిసిల ఆవేదన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అండదండలు చూసుకొని అధికారులు జడ్‌పిటిసిలకు కనీస గుర్తింపు కూడా ఇవ్వడం లేదని జడ్‌పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలులో స్వగృహంలో వైవి.సుబ్బారెడ్డి ని గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరిరెడ్డి, హను మంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం లోని వివిధ సమస్యలను వైవి.సుబ్బారెడ్డి దష్టికి తీసుకెళ్లారు. అనంతరం గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అధికారులను అడ్డంపెట్టుకొని అధికారపార్టీ నాయకులను కించపరిచే విధంగా వ్యవ హరిస్తున్నారని తెలిపారు. హనుమంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ మాట్లాడుతూ హుస్సేన్‌పురం గ్రామానికి తన భార్య మంజు భార్గవి సర్పంచి అయినప్పటికీ సచివాలయ కన్వీనర్ ఎంపిక గురించి తమకు తెలియకపోవడం బాధాకమన్నారు. దీంతో స్పందించి వైవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



వైవి సుబ్బారెడ్డితో మాట్లాడుతున్న జడ్‌పిటిసిలు

స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గ్రామ పంచాయితీలను గ్రామ ప్రభుత్వాలుగా గుర్తించాలని, 73,74 రాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థల తోపాటు పంచాయితీలకు బద లాయించిన 29 శాఖల అధికారాలను అప్పగించాలని ఎపి పంచాయతీ సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేశ్ కోరారు. ప్రజలచే నేరుగా ప్రజాస్వామ్య పద్దతిలో, రాజ్యాంగ స్ఫూర్తితో ఎన్నికైన పంచాయితీ సర్పంచి, పాలకవర్గాలపై రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల అనవసర జోక్యం పోవాలన్నారు. ప్రభుత్వం పంచాయితీ పాలకవర్గాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. సర్పంచుల హక్కులు, అధికారాలు పరిరక్షణ తోపాటు పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కషిచేస్తామన్నారు.

త్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవం

ప్రజాశక్తి-కనిగిరి

నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక శివనగర్ కాలనీలోని సద్గురు దత్త పీఠం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఆరాధన మహోత్సవాన్ని శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఎం. వియజయలక్ష్మి, సుబ్బ రాయుడు దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన ప్రముఖ వాయిద్య కళాకారులు పిజిడి.మణివణ్ణన్,కె. మల్లికార్జున,ఆర్‌జివి. శివరామ గణేశన్,ఎం. శల్యకుమార్, ఎస్. నాగార్జున, భీమవరపు అశోక్, ఎదురూరి వీరాంజనేయులు, మందపల్లి వెంకట్రావు, సునీల్ ఆధ్వరంలో నాదసర్వ కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, గౌరవ సలహాదారుడు డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, యువజన నాయకుడు గోనుగుంట వేణు. చీరాల కామాక్షి కేర్ హాస్పటల్ ఎమ్‌డి డాక్టర్ తాడివలస దేవరాజు, నాయీ బ్రాహ్మణ సేవాసంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పతకమూరి రాంబాబు, రాజమహేంద్రవరపు మురళి, ఉత్సవ కమిటీ సభ్యులు చెరుకూరి బాలరంగయ్య, చింతలపూడి తిరుపాలు, కనిగిరి మనోహర్, పచ్చవ చంద్రశేఖర్, గోపిశెట్టి బాలచెన్నారావు, ద్రోణాదుల మధుసూదన్‌రావు, గొబ్బూరి నారాయణ, ఉప్పలపాటి వెంకట నారాయణ, ఈదర శ్రీనివాసులు, గంగనపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



త్యాగరాజస్వామి గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

సమర్ధవంతంగా నేరాల కట్టడి: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి జిల్లాలో పోలీస్ అధికారులు సమర్ధవంతంగా నేరాలను కట్టడి చేశారని, రోడ్డు ప్రమాదాలను ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్థంలో గణనీయంగా తగ్గించగలిగామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి పురోగతి సాధించామనే అంశాలపై ఎస్‌పి వివరించారు.

హత్య నేరాలు

2021 ద్వితీయార్థంలో 12 హత్యలు, 2022 ప్రథమార్ధంలో 28 హత్యలు జరిగితే 2022 ద్వితీయార్థంలో 12 హత్యలు జరిగాయి. దీనిని బట్టి చూస్తే 2022 ప్రథమార్ధంతో పోలిస్తే 57.14 శాతం నేరాలు తగ్గాయి.

ఉద్దేశపూర్వకంగా చేయని హత్యలు

2021 ద్వితీయార్థంలో 3 కేసులు, 2022 ప్రథమార్ధంలో 2 కేసులు నమోదు అవ్వగా 2022 ద్వితీయార్థంలో ఒక కేసు నమోదు అయిందని పేర్కొన్నారు. దీనిని బట్టి చూస్తే 2022 ప్రథమార్ధంతో పోలిస్తే 50 శాతం నేరాలు తగ్గాయి.

హత్య ప్రయత్నాలు

2021 ద్వితీయార్థంలో 21 కేసులు, 2022 ప్రథమార్ధంలో 21 కేసులు నమోదు అయితే 2022 ద్వితీయార్థంలో 14 కేసులు నమోదు అయినవి. దీనిని బట్టి చూస్తే 2022 ప్రథమార్ధంతో పోలిస్తే 33.33 శాతం నేరాలు తగ్గాయి.

అత్యాచార ఘటనలు

2021 ద్వితీయార్థంలో 35 కేసులు, 2022 ప్రథమార్ధంలో 35 కేసులు నమోదు అయితే 2022 ద్వితీయార్థంలో 16 కేసులు నమోదు అయ్యాయి. ఇలా 54.28 శాతం తగ్గాయి.

అల్లర్లు

2021 ద్వితీయార్థంలో 5 కేసులు, 2022 ప్రథమార్ధంలో 6 కేసులు నమోదు కాగా 2022 ద్వితీయార్థంలో 02 కేసులు నమోదు. 66.66 శాతం అల్లర్లు తగ్గాయి.

మహిళల పట్ల నేరాలు

2021 ద్వితీయార్థంలో 432 కేసులు, 2022 ప్రథమార్ధంలో 427 కేసులు నమోదవ్వగా 2022 ద్వితీయార్థంలో 328 కేసులు నమోదయ్యాయి. కేసులు 23.18 శాతం తగ్గాయి.



మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రాపర్టీకి సంబంధించిన నేరాలు

డబ్బు కోసం హత్య చేసే కేసులు, దోపిడీ, బందిపోటు నేరాలు, రాత్రి సమయంలో జరిగిన దొంగతనాలు, పగలు సమయంలో జరిగిన దొంగతనాలు మరియు సాదారణ దొంగతనాల విషయంలో 2021 ద్వితీయార్థంలో 300 కేసులు, 2022 ప్రథమార్ధంలో 291 కేసులు నమోదవ్వగా 2022 ద్వితీయార్థంలో 283 కేసులు నమోదయ్యాయి. 04.43 శాతం ప్రాపర్టీ నేరాలు తగ్గాయి.

పోక్సో కేసులు

బాపట్ల జిల్లా ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 51 పోక్సో కేసులు నమోదయ్యాయి. ప్రస్తుత కేసులు, గతంలో విచారణలో వున్న కేసులను సమర్ధవంతంగా దర్యాప్తు చేసి, 85 కేసులలో విచారణ పూర్తి చేశామన్నారు. 31 కేసులలో విచారణ జరుగుతున్నట్లు ఎస్‌పి చెప్పారు.

రోడ్డు ప్రమాదాలు

రోడ్డు ప్రమాదాలలో నమోదైన కేసులను పరిశీలించగా 2021 ద్వితీయార్థంలో 346 రోడ్డు ప్రమాదాలలో 116 మంది మరణించగా, 368 మందికి గాయాలు అయినవి , 2022 ప్రథమార్ధంలో 390 రోడ్డు ప్రమాదాలలో 162 మంది మరణించగా, 388 మందికి గాయాలు అయినవి, 2022 ద్వితీయార్థంలో 254 రోడ్డు ప్రమాదాలు సంభవించగ వాటిలో 101 మంది మరణించగా, 278 మందికి గాయాలు అయినవి, జిల్లా పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న పటిష్ట చర్యల వలన 2022 సంవత్సరం ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్థంలో మరణాల శాతం 37.65 వరకు తగ్గాయి, గాయపడిన వారి సంఖ్య 28.35 శాతానికి తగ్గింది.

లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులు

2020లో లోక్ ఆదాలత్‌లో మొత్తం 1945 కేసులు, 2021లో 4,709 కేసులు, 2022లో 12095 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు.

మిస్సింగ్ కేసులు

మిస్సింగ్ కేసులు 2021 లో 506 కేసులు నమోదు కాగా వాటిలో 334 కేసులు ఛేదించారు. 66 శాతం కేసులలో దర్యాప్తు ముగించారు. 2022లో 577 కేసులు రిపోర్ట్ అవ్వగా వాటిలో 394 కేసుల చేధించారు. కేసుల దర్యాప్తు 68.28 శాతం ముగించారు. 2022 సంవత్సరంలో నూతన జిల్లాగా బాపట్ల ఏర్పడినప్పటి నుంచి ఆపరేషన్ పరివర్తన 2.0 లో భాగంగా నాటు సారానే జీవనాధారంగా జీవిస్తున్న 64 కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనాధారం చూపించాలన్న ఉద్దేశంతో పశువులను కొనుగోలుకు, పాల డైరీ, టిఫిన్ సెంటర్ లు, కిరాణా షాపులు, కూరగాయలు కొట్టులు ఏర్పాటు చేసుకోవడానికి, ఆటోలు, కుట్టు మిషన్లు కొనుగోలు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రూ 6లక్షల 70 వేల రుణాన్ని మంజూరు చేయించి వారిని నాటుసారా కాసే జీవన విధానం నుంచి ప్రత్యామ్నాయ మార్గం చూపించినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతంలో ప్రాణాలకు తెగించి 20 మందిని జిల్లా పోలీసులు కాపాడారు. వార్షిక బాపట్ల జిల్లా పోలీస్ 2023 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పి మహేష్, డిఎస్పీ లక్ష్మయ్య, బాపట్ల డిఎస్పి ఏ శ్రీనివాసరావు, చీరాల డిఎస్పి పి శ్రీకాంత్, రేపల్లె డిఎస్పి టి. మురళీకష్ణ, ఏఆర్‌డి ఎస్‌పి ప్రేమ్ కుమార్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేస్తున్న బాచిన కృష్ణచైతన్య

విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యనందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ట్యాబ్‌లు అందజేస్తున్నారని రాష్ట్ర శాప్ నెట్ ఛైర్మన్, వైసీపీ అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో, మండల విద్యాశాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్యను అందించడం కోసం బైజూస్ ద్వారా సాంకేతిక విద్యా విధానాలతో ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. ట్యాబ్‌లు ద్వారా విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత చదువులు చదవాలన్నారు. ఇప్పటికే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 99 శాతం హామీలు నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, జడ్‌పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం సాంబశివరావు, తహశీల్దార్ అశోక్‌వర్ధన్, నాయకులు చింతా రామారావు, ఓరుగంటి కోటిరెడ్డి, ముసలారెడ్డి, డి గాలెయ్య, ఎంపీపీ ఎలమంద, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసిపి అధికారం చేపట్టాక ఎలాంటి అభివృద్ధి లేకుండా రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాలలో బుధవారం 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మూడు గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో నిత్యావసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు అల్లాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంచెలంచెలుగా వివిధ రకాల పించన్లు తొలగించటానికి ముఖ్యమంత్రి పూనుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రభుత్వం ఉన్నత విద్యకు కట్టుబడి ఉంది: కుందురు

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్రంలో విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం కట్టుబడిఉందని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పొదిలి, కొనకనమిట్ల మండలాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా 8వ తరగతి చదువుచున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టాబ్‌లను పంపిణీ చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అద్భుతమైన అవకాశాన్ని అందిపుచుకుని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయి కి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఎంఇఒలు, హెచ్‌ఎంలు, కేజీబీవీ ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

మండల బుత్ స్థాయి కన్వీనర్ల సమావేశం స్థానిక ప్రత్తిపాటి సీతారామ యోగిని కళ్యాణ మండపంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న బూత్ స్థాయి కన్వీనర్లు, ముఖ్య నాయకులు, సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు బుత్ కన్వీనర్ల పాత్రే కీలకమని పేర్కొన్నారు. నవరత్నాల గురించి విస్తతంగా వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో ఆయన సూచించారు.

ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, గుంటూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, ఛైర్మన్ కట్టా మంగ, కౌన్సిలర్లు, పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

300 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఉప్పాల విద్యా సాగర్ సహకారంతో లక్ష్మీ సాయి ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ ఛైర్మన్ గోపాళం రఘుపతి రావు, అధ్యక్షులు అలపర్తి శ్రీనివాస రావు, సెక్రటరీ దండే యజ్ఞ నారాయణ, బూరుగుల సంగమేశ్వర శాస్త్రి, గణేశుల శివరామకృష్ణ, యండమూరి ఉషారాణి, వక్కలగడ్డ వెంకట శ్రీనివాసరావు, కోళ్ళపూడి సుధాకర్ గుప్త పాల్గొన్నారు. అలపర్తి నాగేశ్వరరావు, తోడేటి రజినీకాంత్ తమ వంతు సహకారం అందించారు.



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

విద్యతో విద్యార్థులకు బలమైన పునాది

ప్రజాశక్తి-బల్లికురవ

ఇంగ్లీష్ మీడియంతో బాటు ఆధునిక విద్యను ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించడం ద్వారా పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేస్తున్నారని ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. బుధవారం బల్లికురవలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. అనంతరం జడ్పీ స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాప్ నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, వివిన్న శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలులో ఎనిమిదో తరగతి విద్యార్థులు 18 మందికి ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. జడ్పిటిసి భవనం శ్రీలక్ష్మి, మాజీ జెడ్పిటిసి భవనం శ్రీనివాసరెడ్డి సర్పంచ్ కంచుగంటి పద్మ, ఉప సర్పంచ్ సోమేపల్లి శ్రీనివాసరావు, హెచ్‌ఎం రాందాసు, నాగండ్ల వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు, బుల్లి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండలంలోని పావులూరు జిల్లా పరిషత్ హైస్కూలులో 41 మందికి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చందలూరి గిరిజ, విద్య కమిటీ వైస్ ఛైర్మన్ అనూష, నాయకులు ఎస్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంక్రాంతి నాటికి మహిళామార్ట్‌లు ప్రారంభం

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సంక్రాంతి నాటికి నిజాం పట్నం, కొల్లూరు మండలాల్లో జగనన్న మహిళా మార్ట్‌లను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు జాతీయ ఉపాధి హామీ పథకం డ్వామా ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న మహిళా మార్ట్‌ల ద్వారా స్వయంసంఘాల మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. జిల్లాలో వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా ఇప్పటికి రెండు విడుతల్లో సుమారు రూ.500 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన బ్యాంక్ లింకేజి రుణాలు సక్రమంగా వినియోగించుకున్నారా? లేదా? అనే విషయాలను అధికారులు తెలుసుకోవాలన్నారు. జిల్లాలో మండలానికి 100 పాడి గేదెలు మంజూరు చేయాలని లక్ష్యంగా ఇచ్చామన్నారు. స్వయం సహాయక మహిళలు కోరిన చోట పాడి గేదెలు కొనుగోలు చేసి ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పి.ఎం.ఇ.జి.పి. పథకం కింద మంజూరు చేసిన బ్యాంక్ రుణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో బ్యాంక్ లింకేజ్ పథకం కింద మంజూరు చేసిన రుణాలను నూరు శాతం తిరిగి వసూలు చేయాలని కలెక్టర్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు గృహ నిర్మాణాలకు బ్యాంక్ రుణాలను మంజూరు చేయాలని చెప్పారు. గృహ నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ఇచ్చిన బ్యాంక్ రుణాలను వాటికే వినియోగించుకోవాలని చెప్పారు. సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్ , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్



కారును ఢీకొన బైకిస్టు..

చంద్రబాబు కారుని ఢీకొన్న బైక్

భద్రతలో డొల్లతనం బట్టబయలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి భద్రత కల్పించకపోవడంతో డొల్లతనం బుధవారం బయటపడింది. చంద్రబాబు నాయుడు అమరావతిలోని ఆయన నివాసం నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కందుకూరుకు 'ఇదేం కర్మ రాష్ట్రానికి' అనే ప్రోగ్రాంకు బయలుదేరి వెళుతుండగా.. స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఓ బైకుపై యువకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయాణిస్తున్న కారును డ్రైవర్ వైపు ఢీ కొట్టాడు. ఒక్కసారిగా చంద్రబాబునాయుడు వద్ద ఉన్న ఎస్పీజీ కమాండర్స్ వెంటనే వాహనాలు దిగి.. పరిస్థితిని చక్కబెట్టారు. చంద్రబాబునాయుడు కారు దిగి పరిశీలించారు. ఇంత జరుగుతున్నా కూడా చంద్రబాబు నాయుడు వెంట వచ్చిన ఎస్పీజీ కమాండర్స్ తప్ప ఇటు ప్రకాశం పోలీసులు గానీ, అటు నెల్లూరు పోలీసులు గానీ అక్కడ లేకపోవడం విశేషం. జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్న చంద్రబాబునాయుడుకి ఇక్కడ పోలీసులు సరైన భద్రత కల్పించకపోవడం పట్ల తెలుగుతమ్ముళ్ల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సిఐటియు జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా కాలం సుబ్బారావు, ఎం.రమేష్

ప్రజాశక్తి-చీమకుర్తి



కాలం సుబ్బారావు, ఎం.రమేష్

సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కాలం సుబ్బారావు, ఎం.రమేష్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు 12వ జిల్లా మహాసభలు మంగళవారం నుంచి స్థానిక బూచేపల్లి కళ్యాణమండపంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే. బుధవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా పారా.శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చీకటి శ్రీనివాసరావు, జివి.కొండారెడ్డి, ఈదర అన్నపూర్ణ, ఐవి.రాఘవమ్మ, జివి రాఘవయ్య, బంకా సుబ్బారావు, పిసి కేశవరావును ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శులుగా జి.శ్రీనివాసరావు, పెంట్యాల కల్పన, టి.మహేష్, పల్లాపల్లి ఆంజనేయులు, డి.రాము, డికెఎం రఫీ, టి.రంగారావు, టి.ఆవులయ్య, పి.రూబెన్, సిహెచ్.చిరంజీవి, కె.మాల్యాద్రిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, కె.సుబ్బరామమ్మ వ్యవహరించారు.

ఆక్రమణకు గురైన దేవస్థానం భూములు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక సాక్షిరామలింగేశ్వరస్వామి భూములు ఆక్రమణలకు గురైనట్లు సర్వేలో తేలింది. దేవస్థానం భూములు ఆక్రమణలకు గురౌతున్నాయని, దేవస్థానం ఛైర్మన్ సూది వెంకటరావు, కమిటీ సభ్యులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో బుధవారం రెవెన్యూ అధికారులు స్థానిక రిలయన్స్ పెట్రోలు బంకు పక్కనున్న 8-3 సర్వే నంబర్‌లో ఉన్న 44 సెంట్ల దేవస్థానం భూములను పరిశీలించారు. సర్వే చేశారు. అయితే ఆ భూమిని కొందరు ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నట్లు తేలింది.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి-చీరాల

అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. నియోజక వర్గంలోని కన్వీనర్లు మరియు వాలంటీర్ల ఆత్మీయ సమావేశం స్థానిక చీరాల మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ ఆర్ అండ్ పిఎం హై స్కూల్ ఆవరణలోని ఓఎటి హాల్‌లో బుధవారం నిర్వహించారు. సమావేశానికి చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థని ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను అమలుపరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, రామ సుబ్బులు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావుయాదవ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, బీసీ కమిషన్ మెంబర్ అవ్వరు ముసలయ్య ,ఆర్.బి.కె చైర్మన్ కావూరి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం



థెరీసమ్మకు నివాళులర్పిస్తున్న అనిల్‌కుమార్

మంత్రి సురేష్‌కు పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి, జార్జి విద్యా సంస్థల చైర్మన్ చెరుకూరి థెరిసమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. మార్కాపురంలోని జార్జి అతిథిగృహంలో ఉన్న మంత్రి డాక్టర్ సురేష్‌ను మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్ యాదవ్ బుధవారం పరామర్శించారు. మాజీ జడ్‌పి చైర్మన్ కాటం అరుణమ్మ కూడా పరామర్శించారు. ముందుగా థెరీసమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

అక్కడ విమానాలు..ఇక్కడ ప్రమాదాలు..

- ఎంపీ మాగుంట కృషి ఫలితమివ్వని వైనం
- అట్టర్‌ఫ్లాప్ అయిన 'శింగరాయకొండ రన్‌వే'
- కాంట్రాక్టర్ అత్యాశ, అధికారుల నిర్లక్ష్యమే కారణం



పెద్దికలగుడిపాడు హైవేపై అధికారులు విమానం ద్వారా పరిశీలిస్తున్న దృశ్యం



రన్‌వేపై ప్రమాదానికి గురైన కారు (ఫైల్)

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యవసర ఎమర్జెన్సీ రన్‌వేలు రెండు చోట్ల నిర్మాణం చేపట్టారు. ఒకటి ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని కొరిశపాడు-రేణింగివరం మధ్యలో నిర్మించగా అక్కడ ఈ నెల 29న విమానాలు ట్రయల్‌రన్ వేయనున్నాయి. అదే రీతిలో నిర్మించిన శింగరాయకొండ మండలం, జాతీయరహదారి పరిధిలోని కనుమళ్ల-కలికివాయి మధ్యలో నిర్మాణం చేపట్టిన ఎమర్జెన్సీ రన్‌వేలో విమానాలు దిగే అవకాశం లేకుండా పోయింది. ఇక్కడ నిర్మించిన రన్‌వే అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన కృషి ఫలితం ఇవ్వలేక పోయింది. ఎంపీ మాగుంట శ్రీని వాసులురెడ్డి శింగరాయకొండలో నిర్మిస్తున్న రన్‌ను రెండుసార్లు పరిశీలించారు. శింగరాయకొండ రన్‌వే అట్టర్ ఫ్లాప్ కావడానికి కాంట్రాక్టర్ అత్యాశే కారణమనే విమర్శలున్నాయి. ఎన్‌హెచ్-5 అధికారులు కుమ్మక్కై నిర్మాణాల్లో కాసులకు కక్కుర్తిపడి అట్టర్‌ఫ్లాప్ చేశారు. ఓ పక్క పక్కనే ఉన్న రేణంగివరంలో విమానాలు రన్‌వే మీద దిగుతుంటే.. శింగరాయకొండలో మాత్రం అది ఇప్పట్లో జరిగేలా లేదు. కనుమళ్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి కలికివాయి ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు 3.5 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి మీద రూ.58 కోట్ల రూపాయలతో ఈ రన్‌వే నిర్మాణం చేపట్టారు. రన్‌వే నిర్మాణానికి అంతా చదరంగా ఉండాలి. కానీ ఇక్కడ కాంట్రాక్టర్, జాతీయ రహదారి అధికారులు కుమ్మక్కై రన్‌వేని మొత్తం లెవెల్ లేకుండా చేయటం వల్ల సిమెంట్ రోడ్డుగా ఉన్న ఈ రన్‌వే మొత్తం పగిలిపోయింది. అక్కడ తారురోడ్డు వేసి అతుకులమయంగా చేశారు. అలా చేయటం వల్ల విమానాలు దిగటం అలా ఉంచితే ఆ రన్‌వేపై ప్రమాదాల కారణంగా ప్రాణాలు పోతున్నాయి. వారానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ఇది ఎందుకు జరుగుతుందని జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ సైతం శింగరాయకొండ రన్వేని పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా నివారించాలని సూచించారు. 2019లో మొదలుపెట్టిన ఈ రన్‌వే పనులు ఈ సంవత్సరంలో పూర్తయ్యాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు వందల సంఖ్యలో ప్రమాదాలు జరిగి సుమారు 40కు పైగానే మరణాలు కూడా జరిగాయి. నిత్యం ఏదో ఒక ప్రమాదం శింగరాయకొండ రన్‌వే మీద జరుగుతూనే ఉంది. పక్కన ఉన్న రేణంగివరం రన్‌వేపై విమానాలు దిగుతుంటే.. శింగరాయకొండ రన్‌వే మాత్రం ప్రమాదాలకు నిలయమైంది. ప్రమాద హెచ్చరికలు సైతం జాతీయ రహదారి అధికారులు పెట్టకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గత మూడు నెలల క్రితం శింగరాయకొండ రన్‌వేని రన్నింగ్‌లోకి తేవాలని ఎయిర్ ఫోర్స్ అధికారులను, కాంట్రాక్టర్‌ను, జాతీయ రహదారి అధికారులను రన్‌వే మీదకి దించారు. ఎయిర్‌ఫోర్స్ అధికారులు విమానాలు దిగడానికి ఇబ్బందికరమని నివేదిక సమర్పించారు. విమానాలు తిరగాల్సిన శింగరాయకొండ రన్‌వేపై ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి. పక్కనే ఉన్న రేణంగివరంలో మాత్రం ఈ నెల 29న విమానాలు దిగుతున్నాయి.